www.bestsocialteacher.com



# SSC PUBLIC EXAMINATIONS : JULY-2020
## SOCIAL STUDIES - PAPER - I & II
## MODEL PAPER
## (Telugu Medium)

**Time: 3.15 Hrs.** **Max. Marks : 100 Marks**

**సూచనలు :**

1. జవాబులు రాయడానికి కేటాయించబడిన మూడుగంటల సమయమునకు అదనంగా ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 నిమిషాల సమయం ఇవ్వబడినది.
2. అన్ని జవాబులను విడిగా ఇచ్చిన జవాబుల పుస్తకమునందే రాయవలెను.
3. ప్రశ్నపత్రమునందు నాలుగు విభాగములు ఉన్నాయి.
4. నాలుగో విభాగమునందు అంతర్గత ఎంపిక (ఇంటర్నల్ ఛాయిస్) కు అవకాశం ఉంది.

## SECTION – I

**Note:**
1. ఈ విభాగం నందు ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువమార్లు జవాబులు రాసినట్లయితే, మొదటగా రాసిన జవాబు మాత్రమే పరిగణనలోకి తీసుకోబడుతుంది.
2. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. **12 × 1 = 12 M**

1. జీవనదులకు ఏవైనా రెండు ఉదాహరణలు ఇవ్వండి.
2. తప్పుగా జతపరచబడిన జతను గుర్తించి సమాధానపత్రములో రాయండి.

| | |
|---|---|
| ప్రాథమిక రంగం | చేపలు పట్టడం |
| ద్వితీయ రంగం | గనుల తవ్వకం |
| తృతీయ రంగం | బ్యాంకింగ్ |

3. థార్ ఎడారిలో అతి తక్కువ వర్షపాతానికి కారణమవుతున్న పర్వతాలు ఏవి ?
4. భారతదేశంలో త్వరలో జనగణన మొదలుకానున్నది. దీని వలన వయోపరిమితి (age structure), లింగ నిష్పత్తి మరియు అక్షరాస్యతా శాతం తెలుస్తాయని A అంటున్నాడు. జనాభా పరిమాణం, జనసాంద్రత తెలుస్తాయని B అంటున్నాడు. వీరిద్దరిలో ఎవరు చెప్పిన అంశం సరైనది ?
   - A మాత్రమే
   - B మాత్రమే
   - A మరియు B రెండూ
   - పైవేవీ కాదు
5. పేదలలో కూడా అత్యంత పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నెలకు 35 కేజీల ఆహార ధాన్యాలు అందుతాయి. దీనికి సంబంధించిన రేషన్ కార్డు పేరును తెలపండి.
6. క్రింది వానిలో భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న ప్రదేశం ఏది ?
   - త్రివేండ్రం
   - కన్యాకుమారి
   - చెన్నై
7. యు.ఎస్.ఎస్.ఆర్ (U.S.S.R) ను విస్తరించండి.



www.bestsocialteacher.com

www.bestsocialteacher.com



8. మొదటి జతలోని అంశముల మధ్య గల సంబంధమును అనుసరించి రెండవ జతలో గల ఖాళీని పూరించండి.

వియత్నాం : ఫ్రాన్స్ : : భారతదేశం : ?

9. క్రింది ఇవ్వబడిన లోగో ఏ అంతర్జాతీయ సంస్థకు చెందినది ?

| లోగో | అంతర్జాతీయ సంస్థ |
|---|---|
| | |

10. హిందీ వ్యతిరేక ఆందోళన ప్రారంభమైన రాష్ట్రమేది ?

11. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడు .......... (ఖాళీని పూరించండి.)

12. క్రింది సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నకు జవాబు ఇవ్వండి.

| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం | రష్యా విప్లవం | వర్సయిల్స్ సంధి | రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దాడి |
|---|---|---|---|---|
| 1914 | 1917 | 1919 | 1939 | 1942 |

**Q. మొదటి ప్రపంచ యుద్ధం నుండి యుద్ధం ముగియక ముందే విరమించుకున్న దేశమేది ?**

## SECTION – II

**Note:** 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. **8 × 2 = 16**


13. నిర్వాహక పెట్టుబడి అనగానేమి ?

14. "ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేధించడం మంచిది." – దీనిపై మీ అభిప్రాయాన్ని రాయండి.

15. క్రింది ఇవ్వబడిన సమాచారాన్ని బార్ గ్రాఫ్ (చిత్తు పటం)లో చూపండి.

| సంవత్సరం | సాగు విస్తీర్ణం (మిలియన్ హెక్టార్లలో) |
|---|---|
| 2000 | 140 |
| 2010 | 140 |

16. **జనాభా ఆధారంగా గీయబడిన క్రింది ప్రపంచ పటాన్ని పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నకు సమాధానమివ్వండి.**





**Q. పై పటంలో ఆసియా ఖండం అన్నిటికంటే పెద్దదిగా కన్పిస్తున్నది. దీనికి కారణం ఏమిటి ?**



www.bestsocialteacher.com

17. నైజీరియా ఎదుర్కొన్న ఏవైనా రెండు పర్యావరణ సమస్యలను ఏవేని రెండిటిని పేర్కొనండి.
18. భారతదేశంలో 1977 ఎన్నికల యొక్క ప్రాధాన్యతను తెలపండి.
19. **క్రిందనీయబడిన పట్టికను పరిశీలించి, ఈయబడిన ప్రశ్నలకు సమాధానములిమ్ము.**





1) 1989–1990లలో అధికారంలో ఉన్న పార్టీలు ఏవి ?
2) ఎన్.డి.లోని పార్టీలు ఏవి ?

20. "నా నాలుగురు చిన్నపిల్లలు ఒకనాడు వాళ్ల చర్మం రంగుబట్టి కాకుండా వాళ్ల వ్యక్తిత్వ లక్షణాలను బట్టి అంచనా వేసే దేశంలో ఉంటారని నాకొక కల ఉంది ..." **డా॥ మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ డా॥ కింగ్.**
**ఈ ఉపన్యాసంలోని సున్నితత్వాన్ని తెలియచేయండి.**


## SECTION – III

**Note:** 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. **8 × 4 = 32**

21. కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి మనం తీసుకోదగిన జాగ్రత్తలను సూచించండి.
22. హిమాచల్ ప్రదేశ్ పాఠశాల విద్యావిప్లవమునకు సంబంధించి మిమ్ములను ఆకర్షించిన ఏవైనా నాలుగు ముఖ్యాంశములను తెలపండి.
23. క్రింది గ్రాఫ్ ఆధారంగా మీ పరిశీలనలను రాయండి.



24. క్రింది పటం ఆధారంగా జనవరి నెలలో 15 డిగ్రీకు మించిన సగటు ఉష్ణోగ్రతలను నమోదు చేసే ఏవైనా నాలుగు రాష్ట్రాలను పేర్కొనండి.




25. 'ఆధునిక చైనా నిర్మాత'గా ఎవరిని పరిగణిస్తారు ? ఆయన కార్యక్రమంలోని 'మూడు సిద్ధాంతములు' ఏవి ?

26. నానాజాతిసమితి గురించి రాయండి.

27. మన రాజ్యాంగంలోని సామాజిక మార్పునకు దోహదం చేసే అంశాలను పేర్కొనండి.

28. ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో మహిళలు నిర్వహించిన పాత్రను వివరించండి.

## SECTION-IV

**Note:** 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. **5 × 8 = 40**

29. పశ్చిమ కనుమల యొక్క నిర్మితీయ లక్షణాలను వివరించండి.

**(లేదా)**

భారతదేశ ఋతుపవన వ్యవస్థను వర్ణించండి.

30. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఏ చర్యలను తీసుకుంటున్నది ? వివరించండి.

**(లేదా)**


వలస కార్మికుల సమస్యలను వివరించండి.

31. హిట్లర్ ఈ విధంగా వ్యాఖ్యానించాడు "పురుషుల ప్రపంచంలో, అతని ప్రధానరంగంలో మహిళలు జోక్యం చేసుకోవడం సరి కాదు" – అతని ఈ మాటలు ఎంతవరకు సమర్థనీయము ? మీ అభిప్రాయము వ్రాయండి.

**(లేదా)**

"అత్యవసర పరిస్థితి భారత ప్రజాస్వామ్యమునకు ఒక వెనుకడుగు" – ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా ? మీ అభిప్రాయాన్ని వివరించండి.

32. క్రింది గ్రాఫ్‌లోని సమాచారం ఆధారంగా ప్రచ్ఛన్న యుద్ధమునకు సంబంధించి ఏవైనా నాలుగు అంశాలను పేర్కొనండి.




రేఖాచిత్రం 1 : అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు

**(లేదా)**

క్రింది సమాచారం ఆధారంగా ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

కాల పట్టిక

| | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం, జూలై 28 | 1914 |
| రష్యా విప్లవం | 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | 1918 |
| వర్సయిల్స్ ఒప్పందం | 1919 |
| నానాజాతి సమితి ఏర్పాటు | 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | 1933 |
| రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభం | 1939 |
| రష్యాపై జర్మన్ దండెత్తటం | 1941 |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | 1945 |
| రెండవప్రపంచయుద్ధంముగింపు.ఆగస్టు | 1945 |

i) రెండవ ప్రపంచయుద్ధంలో విజయం సాధించినవారెవరు?
ii) రెండవ ప్రపంచయుద్ధానికి తక్షణ కారణమేది ?
iii) రెండవ ప్రపంచయుద్ధంలో ఆలస్యంగా చేరిన దేశమేది?
iv) యూదుల మారణకాండకు ప్రధాన బాధ్యత వహించవలసిన వ్యక్తి పేరును తెలపండి.

33. **A)** భారతదేశ అవుట్‌లైన్ పటంలో క్రింది అంశాలను గుర్తించుము. **4 M**

a) 1) ఢిల్లీ
2) లక్షదీవులు
3) గోదావరి నది
4) అరుణాచల్‌ప్రదేశ్

**(లేదా)**

b) 1) ఆరావళీలు
2) కృష్ణానది
3) సిక్కిం
4) హిందూ మహాసముద్రము

**B)** క్రింది దేశాలను ప్రపంచ అవుట్‌లైన్ పటంలో గుర్తించుము. **4 M**

a) 1) ఈజిప్ట్
2) పోర్చుగల్
3) చైనా
4) యు.ఎస్.ఏ

**(లేదా)**

b) 1) మధ్యధరా సముద్రం
2) శ్రీలంక
3) భూమధ్యరేఖ
4) ఫ్రాన్స్



www.bestsocialteacher.com